## ప్రసంగము 13

# నేటి సంఘమునకు దేవుని ఆదేశాలు

## (1 కొరింథీయులకు 16:1-24)

16వ అధ్యాయంలో పౌలు కొరింథీ క్రైస్తవులకిచ్చిన ఆదేశములను - ఇతరుల గూర్చి ఆందోళన చెందుతున్నవారై యుండుడి, బలవంతులును ప్రేమగలవారునై యుండుడి, దేవుని సేవకులకు ఉపచారము చేయుచుండుడి, సకల విశ్వాసులు సమైక్యముగా కలిసియుండునట్లు బంధించు అంశమును గుర్తించుచు దానిని మరి ఎక్కువగా పెంచిపోషించుచుండుడి, మరియు ప్రభువును సర్వోచ్ఛముగా ప్రేమించుడి మొదట వాటిని - మనము పాటించుచుండవలెను. ఏదిఏమైనా, దేవుని ప్రజలు గల ప్రతి ఒక్క సంఘ సమూహము దానికి ఆవల నున్నవారిని మరియు వారి స్థితిగతులను చూచి - ప్రభువు కార్యాభివృద్ధి నిమిత్తము వారి కొరకు తానేమి చేయగలదో తెలిసికొనుటకు పౌలు పలికిన మాటలు ఒక హెచ్చరికగా ఉండునట్లు అనుమతించుట ఉత్తమోత్తమమైన అన్వయమై ఉండగలదు.

ఆయన కొరింథీయులకు వ్రాయుచుండిన తన పత్రికను ముగించుచుండినప్పుడు పౌలు ఉద్దేశము అదే అయియుండెను. ఆయన వారి సమస్యల గూర్చి చాలినంత కంటె ఎక్కువగానే చర్చించాడు. సౌభ్రాతృత్వమునకు లేక సంఘము యొక్క విశ్వవ్యాప్త ప్రేషితోద్యమమునకు సంబంధించిన కొన్ని సూచనలు చేసాడు. ప్రతిక యొక్క ముగింపునకు వచ్చేటప్పటికి, వారికి దూరములో ఉండిన విశ్వాసుల యెడల కలిగియుండవలసిన పరోపకారబుద్ధి గూర్చి, ఇతర స్థలాల్లో బోధకులుచేయుచుండిన పనుల గూర్చి, మరియు ప్రతి చోటనుండిన క్రైస్తవులు కలిసికట్టుగా ఉండినట్లు వారిని బంధించుచుండిన ప్రేమ మరియు సౌభ్రాతృత్వ బంధముల గూర్చి మాటలాడాడు. బహుశ, "మీరు మీ సమస్యలను పరిష్కరించవలెనని ప్రయత్నము చేయుచుండగా, కొరింథుకు ఆవలనున్న స్థలాల్లోగల ఇతరుల అవసరములను మర్చిపోవద్దు!" అని ఆయన చెప్పుచుండెనని మనము చెప్పుకొనవచ్చును. "మీ కన్నులు పైకెత్తి చూడండి! సంఘము ప్రపంచంలోని అనేక ప్రదేశాల్లో ప్రబలియున్నది! ప్రతి చోటనున్న ప్రతి ప్రజా గుంపునకు అవసరములున్నవి! ప్రతి దేశములోను నశించినవాడు నశించువారిగానే మిగిలియున్నారు!" అనునది ఆయన సందేశమై యుండినది.

ఇతరుల అవసరముల గూర్చిన వారి సావధానమును ఆకర్షించవలెనని ఆశించుట ద్వారా, పౌలు కొరింథులోని క్రైస్తవుల సమస్యలు పరిష్కరింపబడునట్లు సహాయము చేయుచుండెను. సొంత విషయములతోనే సంతృప్తిపడు స్వభావముగలవారు సంతోషంగా ఉండుట అంత సంభావము కాదు. ప్రజలు నిరుత్సాహపర్చబడుచు అణగద్రొక్కబడినప్పుడు, "నిన్ను గూర్చి నీవే అంత అధికంగా ఆలోచించుట మానుము! నీకు అవసరమైయున్న సహాయము కొరకు మరియొకరి యొద్దకు వెళ్లుము" అని కొన్ని పర్యాయములు వారికి చెప్పవలసి యుండును. ఈ ఆలోచనను తీసికొనువారు వారి స్వంత సమస్యలు అదృశ్యమైపోయినవని లేదు క్షీణించిపోయినవని కనుగొనుటకు అవకాశములు కలవు. ఇతరులకు సహాయపడగలుగుటకు మనలు మనము మర్చిపోవుట ద్వారా, మనము ఎంతో

గొప్ప ఆనందానుభూతి పొందుకొందుము. వారికి ఎన్నో సమస్యలుండినప్పటికిని, ఇతరులు వారికి సమీపములో ఉన్నా దూరములో ఉన్నా వారికి దీవెనకరముగాను ప్రయోజనకరముగా ఉండుటకు వారు యింకా ఎక్కువ ప్రయాసపడినట్లయితే, కొరింథు సంఘము ఆధ్యాత్మికంగా మరి ఎక్కువ ఆరోగ్యవంతమైనదిగాను విధ్యుక్త ధర్మములను నెరవేర్చుటలో మరి ఎక్కువ విజయంతమైనదిగాను ఉండునని పౌలుకు తెలియును.

అలాంటప్పుడు 1 కొరింథీ 16వ అధ్యాయంలోనుండి మనము నేర్చుకొనవలసిన సందేశము ఇదే: ప్రతి ఒక్క సంఘము స్థానిక సమాజమునకు ఆవల గల ప్రభువు కార్యాభివృద్ధి గూర్చి ఆసక్తితో ఆందోళన చెందుచున్నదై యుండవలెను!

## "సౌభ్రాతృత్వమును ప్రేమించుము"

ప్రతి క్రైస్తవుడు తనకు తానుగా తనంతట తానే జీవించుట దేవుని సంకల్పము కాదు; మనలో ప్రతి ఒక్కరమును ఇతరులను ప్రేమించుచు ఇతరులచేత ప్రేమించబడునట్లు మనము సంఘ సమూహములో భాగమై యుండవలెనని ఆయన ఆశించుచున్నాడు. మనము మన సోదరసోదరీమణులను ప్రోత్సాహించుటకును మనము వారిచేత ప్రోత్సాహింపబడునట్లును మనము సంఘమును శరీరములో భాగమై యుండవలెనని ఆయన ఆశించుచున్నాడు. ఇదే విధంగా, దేవుడు ప్రభువు యొక్క (సార్వత్రిక) సంఘములోని ప్రతి ఒక్క సంఘము స్వపరిపాలన స్వయం ప్రతిపత్తి – గల సంఘమై యుండు నిమిత్తము ఒక ప్రణాళిక వేసియున్నాడు కానీ, దేనికది ఇతరులతో ఎటువంటి సంబంధాలు లేని ఏకాకి సంఘమై యుండట కాదు. ఆయన సంధులోని ప్రతి సమూహము, ఒక సౌభ్రాతృత్వములో మనము భాగమైయున్నామని గుర్తించవలెననియు మనము ఆ "సౌభ్రాతృత్వమును ప్రేమించవలెననియు" ప్రభువు కోరుచున్నాడు (1 పేతురు 2:17).

కొరింథులోని సంఘము తనకిష్టమైన దారిలో తనకైతానుగా వెళ్లిపోవుటకు, ఇతరమైన మరి ఏ సంఘముతోనైనను సంబంధము లేకుండగానే తన స్వంత నియమములను వినియోగించుకొనుటకును మొగ్గుచూపుచుండినట్లు విదితమైనది. యెరూషలేములోని విశ్వాసుల కొరకు పోగుచేయబడిన చందా అన్య జనుల సంఘములను ఒక్క చోటికి తెచ్చి అన్యజనుల మరియు యూదుల సమూహముల మధ్య సంబంధములను బలముగా సంధించుటకు ఉద్దేశింపబడినదై యుండవచ్చును. యెరూషలేములోని పరిశుద్ధుల నిమిత్తము కొరింథీ సంఘము అందజేసిన ఆర్థిక సహాయము, మరియు ఇతర సంఘములు వారికి తెలియజేసిన అభివందనములు, వారు ఒక గొప్ప సౌభ్రాతృత్వములో భాగమై యుండిరను వాస్తవము గూర్చి వారిని మేల్కొలిపి యుండును. వారు ఆ సౌభ్రాతృత్వమును ప్రేమించవలెనని పౌలు వారిని ప్రోత్సాహించుచుండెను.[1]

ఈ రోజుల్లో కొన్ని సంఘములు ఒక విధమైన దురహంకారముతో కూడిన వ్యక్తివాదమును అభ్యసించుచుండవచ్చును. వారికేమియు తెలియదు మరియు ఇతర సంఘములు చేయుచుండు విషయములను వారు ఏమియు పట్టించుకొనరు. ఇటువంటి వైఖరికి మనము ఆమడ దూరమునకు ఆవల ఉందాము. మనము విశాల సౌభ్రాతృత్వములో ఒక విభాగమై యున్నామనియు ఆ సౌభ్రాతృత్వమును ప్రేమించాల్సిన బాధ్యత కూడ మన మీద ఉన్నదనియు జ్ఞాపకముంచుకొనుటకు సహితము విఫలమగునంతగా మనము మన

స్వంత కార్యకలాపములలోనే నిమగ్నము కాకుండునట్లు మనము నిశ్చయపర్చుకొందాము, క్రీస్తునందలి మన సోదరసోదరీమణులను ప్రేమించవలెనంటే, మనము వారిని ఎరిగియుండవలెను. ఇతర సంఘములు చేయు పనులు మరియు సాధించు సఫలీకృతముల గూర్చి మనకు తెలియజెప్పబడుచుండవలెను. విశ్వవ్యాప్తంగా విస్తరించియున్న అనుబంధ సంఘములను ప్రోత్సాహించుటకు మనం మన శాయశక్తులా ప్రయాసపడవలెను.

## "పరోపకారబుద్ధిగలవారై యుండుడి"

క్రైస్తవులు, వ్యక్తిగతముగాను సామూహికముగాను (సంఘముగా) ఇతరులకు మేలు చేయుచున్నవారై ఉండవలెను. మన స్వంత కుంటుంబములలోను సమాజములలోను పరోపకారబుద్ధి చూపించు పనులను చేపట్టుటకు మనము తగు శ్రద్ధవహించవలెనని ప్రభువు కోరుచున్నాడు, వాస్తవమునకు, మనము – వ్యక్తిగత క్రైస్తవులముగాను సంఘముగాను "మనము సమయము దొరికినకొలది అందరి యెడలను – మేలు చేయుదుము" (గలతీయులకు 6:10).

మనము మన కుటుంబికుల – సంఘ సభ్యులు లేదా అవసరములోనున్న ఇతరులెవరైనను – అవసరములను తీర్చుచున్నప్పటికిని సంఘమునకు వెలుపలికి చూచుచు ఇతర దేశములలో గల ప్రజల అవసరములను గుర్తించవలెనని మనపైనున్న బాధ్యత తొలగింపబడలేదు. వారు ఎన్నడైనను వ్యక్తిగతముగా కలిసికొనని, వందలకొలది మైళ్ల దూరములో నివసించుచుండిన సహ విశ్వాసులకు సహాయము చేయవలెనని కొరింథు సంఘము కోరబడినది.

దూర సుదూర ప్రదేశములలో గల అనాథ బాలబాలికల గూర్చి ప్రజలు ఆందోళన చెందుచున్నారా? ప్రజలు వారికి ఆర్థిక పోషణను సమకూర్చుట ద్వారా సహాయము చేయగలుగునట్లు మనము ప్రయాసపడుట సరైన పనియైయున్నది. ప్రపంచములోని ఇతర ప్రదేశములో గల పిల్లలు ఆకలి మంటలచేత అలమటించిపోతున్నారా? అలాంటప్పుడు వారికి ఆహారమును సరఫరా చేయుట స్థానిక సంఘములు చేయగల సరైన పనియగును మరియు మనుము స్థానిక సంఘములకు సహాయము చేయుట మనము చేయగల సరైన పనియగును. విషాదాంత సంఘటనలు – పెద్ద పెద్ద గాలివానలు, భూకంపములు, ఉప్పెనలు, ఆకస్మాత్తుగా విస్ఫోటకమై విజృంభించు అగ్నిపర్వతములు – ప్రజలు జీవితాలను ఛిన్నాభిన్నం చేస్తూ ప్రజలను నిరాశ్రయులను చేస్తూ, వారిని దిక్కులేనివారిగా చేస్తూ, బాధలు మరణములు కలుగజేస్తున్నాయా? ఇటువంటి ప్రకృతి వైపరీత్యాలను మనము ఆపుజేయలేకపోయినా క్లేశములను అదుపుజేయలేకపోయిననూ కొంతవరకైనా ఉపశమనము కలిగించు సహాయక కార్యక్రమములు చేపట్టినట్లయితే, ఆ పని చేయుటయే మేలు! మన చుట్టూర నున్నవారిలో ఎవరునూ ఆకలితో బాధపడకున్నను లేకా ఇబ్బందులలో లేకున్నను, మనము పరోపకారబుద్ధి గల పనులను చేపట్టుచూ దానిని అమలు చేయాల్సిన మన బాధ్యత తగ్గలేదు మరియు అది తొలగింపబడలేదు.

## "నశించుచున్నవారిని వెదకి రక్షించండి"

కొరింథీ క్రైస్తవులు యెరూషలేములోని విశ్వాసుల నిమిత్తము చందాను పోగుచేయు విషయంలో ఇవ్వక అంటిపెట్టుకొని ఉండకూడదని పౌలు ఎంతగా ఆశించాడో అంతకంటె

ఎక్కువ సువార్తను అంగీకరించి రక్షణ భాగమును పొందుకొనిన వీరు సువార్త విస్తరణ విషయంలో కూడ నిస్వార్థపరులై యుండవలెనని పౌలు ఆశించాడు. ఎఫెస్సులో సువార్తను ప్రకటించుటకు ఆయనకు మంచి తరుణములు దొరుకుచున్నందుకును అపొల్లో మరొక ప్రదేశములో సువార్తను ప్రకటించుచున్నందుకును వారు ఆనందించవలెనని కోరుచున్నాడు.

అదేవిధంగా, మనమున్న చోట సువార్తను ప్రకటించుచున్నాము లేక సువార్త ప్రకటింపబడుచున్నది గనుక మనమొక మంచి పనే చేయుచున్నామని మనము నమ్మినప్పటికిని, దేవుడు మననుండి కోరుచున్నది ఇంతేనని అనుకొంటూ మనము సంతోషిస్తూ సంతృప్తిచెందకూడదు. ఎందుచేతనంటే మన స్వంత కుటుంబాల్లోనే, మన బంధువులలోనే, మన స్నేహితుల్లోనే, మన పొరుగువారిలోనే రక్షింపబడనివారు యింకా ఎందరో ఉన్నారు గనుక పరిస్థితి యిలా ఉన్నంత కాలము యేసు ప్రేమ సందేశమును వారికి తెలియచెప్పుటకు మనము శ్రమిస్తూ వారు రక్షింపబడునంతవరకు విశ్రమింపకుందము. అంతమాత్రమేగాక, ప్రపంచ నలుమూలల్లో గల చెప్పనశక్యమైన వేలాది మంది ప్రజలు అసలు సత్యము తెలియక యింకా పాపాంధకారములోనే కొట్టుమిట్టాడుచున్నారు. గనుక వారికి కూడ రక్షణ సువర్తమానము అందించబడునంతవరకు మనము ప్రయాసపడుచునే యుందము.

అనేక సంఘ సమూహములు వారికి సమీపములో ఉన్నవారికి మాత్రమే దేవుని వాక్యమును ప్రకటిస్తే సరిపోతుందని అంటారు. అనుకొంటారు. వారి బాధ్యత అంతవరకే పరిమితమైనదన్నట్లు పనులు చేస్తుంటారు, కానీ "సర్వలోకమునకు వెళ్ళవలసిన" బాధ్యతను విస్మరిస్తారు (మార్కు 16:15). మనము కూడ వారివలెనే అనుకొంటూ సర్వలోకమునకు వెళ్లకుండా మానుకొంటున్నామా?

**సారాంశము: "సంఘమా, నీకు వెలుపలనున్న వారిపై కూడా నీ దృష్టి సారించుము!"**

సంఘము తనకు వెలుపలనున్న వారి వైపు కూడ ఒక్కసారి చూచినట్లయితే, ఫలితమేమై యుండును? ఇతర చోట్ల నుండు ప్రజలు బహిరంగముగాను ఆధ్యాత్మికముగాను ఆశీర్వదింపబడుదురు, మరియు మనము అంతకంతకు మన పరలోక తండ్రి వలె అగుచున్నామని తెలియు సంతృప్తి మనకు కలుగుతుంది. దేవుడు లోకములోనున్న సమస్త జనులను, వారు చూడటానికి ఎలా అగుపిస్తారు లేదా వారు ఎక్కడెక్కడ నివసించుచున్నారు అను అంశముతో నిమిత్తమేమియును లేకుండా, అందరినీ ప్రేమించుచున్నాడు. ఇతర స్థలములందుగల వారికి మనము ప్రేమను ప్రదర్శించునప్పుడు, మనము దేవుని పోలినవారమగుచుందుము. సర్వలోకములో సమస్త జనులు రక్షింపబడవలెననుదే ఆయన యొక్క అతి గంభీరమైన ఆకాంక్షయై యున్నది.

మనకు వెలుపల నున్నవారిని గమనించుచుండు దృష్టిని అభివృద్ధి చేసికొనుట, మన సంఘము లోపల నుండు సమస్యలు పరిష్కరించుకొనుటకు కూడ ప్రయోజనకరమగును, తనను గూర్చి మాత్రమే చింతించుచుండువారు ఆనందంగా ఉండరు, ఆరోగ్యంగా ఉండరు. అలాగే, స్వయంను గూర్చి మాత్రమే చింతించుచుండు సంఘము కూడ అధ్యాత్మికముగా అనారోగ్యముతో బాధపడుచున్నదగును; ఆ సంఘ సభ్యులు ఆనందానుభూతి చెందనివారుగాను ఆధ్యాత్మికంగా ఆరోగ్యంలేనివారునై యుందురు.

ఏదిఏమైనా, సంఘము దాని దృష్టి కేంద్రమును అంతరంగ పోరాటములనుండి

విశ్వవ్యాప్త ప్రోషితోద్యము వైపు మళ్లించుకొన్నట్లయితే, సంఘమును విభజించు సమస్యలు వాటి అసలైన దృష్టికోణములో – తారతమ్యమునుబట్టి అవి అంత ముఖ్యమైనవి కావనియు, వాటిని సులభముగా పరిష్కరించుకొన వచ్చుననియు – చూడనగును. బాహ్యమును దృష్టించు సంఘములోని సభ్యులు ఆ సంఘములో సమృద్ధియైన జీవమున్నదని కనుగొనుచు ఆధ్యాత్మిక ఆనందమును ఆరోగ్యమును అనుభవించుటకు అంతకంతకు అధికముగా ఎదుగుచున్న సంఘమగుటకు అవకాశములు ఎక్కువగానున్నవి.

---

సూచన

[1]ఈ సందర్భములో విల్యమ్ బార్క్లేగారి వ్యాఖ్యానము సముచితమైనదిగా ఉండును: "(యెరూషలేములోని పరిశుద్ధుల కొరకు పోగుచేయబడిన చందా) సంఘ సమైక్యతను ప్రదర్శించుటకు ఒక మార్గమై యుండునది. వారు ఒక సంఘములో సభ్యులైయున్నారనియు, సంఘములోని ప్రతి భాగము నిర్వర్తించవలసిన అనివార్యమైన కార్యములున్నాయనియు వారు మిగిలినవారి యెడల బాధ్యత కలిగియున్నారనియు చెదరిపోయిన క్రైస్తవులకు నేర్పించుటకు అదొక మంచి పద్ధతియై యుండినది" (William Barclay, *The Letters to the Corinthians,* The Daily Study Bible, 2d ed. [Edinburgh: St. Andrews Press, 1954; reprint, Philadelphia: Westminster Press, 1956], 181).